06ATP27_06ATP27.qxd 09-06-2023 PM 11:00 Page 1



# గాలివాన భీభత్సవం

## - రెండు ఇళ్లపై కప్పులు ఎగిరిపడిన వైనం



ట్రాక్టర్‌పై విరిగిపడిన చెట్టు, విద్యుత్‌లైన్‌పై చెట్లుపడటంతో విరిగిపోయిన విద్యుత్ స్తంభం

రామగిరి, జూన్ 9 ప్రభాతవార్త : మండల కేంద్రమైన రాగిమరిలో శుక్ర వారం సాయంత్రం కురిసిన గాలివాన భీభత్సవం సృష్టించింది. వగగండ్లవానతో పాటు ఈదురు గాలులు బలంగా వీచడంతో ఇంటి పైకప్పులు, చెట్లు నేలకొరిగాయి. రామగిరిలోని చాకలిముత్యాలప్ప, చాకలి రాజేష్ ఇళ్లు గాలివానకు పైకప్పులు పూర్తిగా ఎగిసిపడ్డాయి. దీంతో ఇంటిలోని సామాగ్రి, బియ్యం తదితర వస్తువులు తడిసిపోయాయి. నిత్యావసర వస్తువులైన తెచ్చుకుందామనుకున్న వడగంట్ల వాన రావడంతో బయటకు రాలేక పోయారు. దీంతో తీవ్ర నష్టం వాటిల్లింది. రామగిరిలో ప్రాథమిక పాఠశాల వద్ద చెట్లు కొమ్మలు విరిగి అక్కడే ట్రాక్టర్‌పై పడటంతో ట్రాక్టర్ పాక్షికంగా దెబ్బతింది. రామగిరి కెనరాబ్యాంక్ వద్ద ఎ సీ్స కాలనీలో విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. ఇవేకాకుండా పలుచోట్ల విద్యుత్ వైర్లు తెగిపోయినట్లు తెలిసింది. కేవలం రామగిరికి అటు కిలోమీటరు , ఇటు కిలోమీటరు మాత్రమే వర్షం కురిసింది. కొత్తపల్లిలో కూడా ఓ మోస్తారు వర్షం కురిసింది. పగతి వేళలో వర్షంతోపాటు ఈదురుగాలులకు ప్రజలు భయాందోళనకు గురయ్యారు.



గాలివానకు దెబ్బతిన్న ఇళ్లు

# ఇంటి నిర్మాణాలు త్వరగా పూర్తయ్యేలా చూడండి



జగనన్న లే అవుట్‌ను పరిశీలిస్తున్న డిఎస్ఓ వంశీక్రిష్ణారెడ్డి తదితరులు

బత్తలపల్లి, జూన్ 9 ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించిన జగనన్న లేఅవుట్‌లలో ఇంటి నిర్మాణాలు త్వరగా పూర్తీ చేసేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని డిఓస్ఓ వంశీక్రిష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన మండలకేంద్రంలోని జగనన్న లే అవుట్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన లే అవుట్‌లలో లబ్ధిదారులకు అందించిన ఇంటిపట్టాలు, బేస్‌మెంట్ లెవల్, పూర్తయిన గృహల వివరాలను హౌసింగ్ ఏఈ రాజశేఖర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణాలు నత్తనడకన జరుగుతుండడం పట్ల ఆయన అసంతృప్తిని వ్యక్తం చేశారు. త్వరిత గతిన ఇంటి నిర్మాణాలు పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. కాలనీలలో వీధిలైట్ల సమస్య వుందని తెలపడంతో కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. ఆయన వెంట ఎంపిడిఓ శ్రీదేవి, ట్రాన్స్‌కో ఏఈ శివయ్య, సిఎస్‌డిటి శారద, విఆర్‌ఓ రవికాంత్‌రెడ్డి తదితరులు వున్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన జగదీష్

బత్తలపల్లి, జూన్ 9 ప్రభాతవార్త : ద్విచక్రవాహనాన్ని బొలెరో వాహనం ఢీకొన్న ప్రమాదంలో గుమ్మళ్లకుంట ఎస్సీ కాలనీకి చెందిన యువకుడు మృతిచెందాడు. బత్తలపల్లి పోలీసులు తెలిపిన వివరాల మేరకు గుమ్మళ్లకుంట ఎస్సీ కాలనీకి చెందిన నారాయణస్వామి కుమారుడు జగదీష్(21) ద్విచక్రవాహనంలో తంభాపురం గ్రామానికి వెళ్లి పనులు ముగించుకుని ఇంటికి తిరిగి వస్తున్నాడు. ద్విచక్రవాహనం కాలనీ సమీపంలోకి రాగానే బత్తలపల్లి వైపు నుండి వస్తోన్న బొలెరో వాహనం ఢీకొనింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన జగదీష్‌ను స్థానికులు వెంటనే 108 వాహనంలో ఆర్డీటి ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొదుతూ మృతిచెందాడు. బత్తలపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ధర్మవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# మంచినీటి కొలాయిలను ప్రారంభించిన చైర్మన్



మంచినీటి సమస్యపై మహిళలకు వివరిస్తున్న రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, జెడ్పిటిసి కోటి సుధ

బత్తలపల్లి, జూన్ 9 ప్రభాతవార్త : మంచినీరు రాక అల్లాడుతున్న పలు కాలనీలలో మంచినీరు అందేలా చేసి కొళాయిలను రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్‌బాబు, జెడ్పిటిసి సభ్యురాలు కోటి సుధలు ప్రారంభించారు. శుక్రవారం మండలకేంద్రంలోని వినాయకనగర్, స్టేట్‌బ్యాంకు దగ్గర, అనంతరూరల్ స్కూల్ ఏరియాలలో నీటి కొళాయిలను ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పంచాయితీ నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలన్నారు. కొళాయిల వద్ద మురికినీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. కొళాయిల వద్ద అందరికి నీరు అందేలా చూసుకోవాలని, ఎక్కడా ఘర్షణలకు దిగవద్దని సూచించారు.

# మరణించిన ఎఆర్ కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం



కానిస్టేబుల్ భార్య అశ్వినికి చెక్‌ను అందిస్తున్న జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవరెడ్డి దృశ్యం

పుట్టపర్తి, జూన్ 09, ప్రభాతవార్త : గత మార్చినెలలో జరిగిన రోడ్డు ప్రమాదం నందు మరణించిన ఎఆర్ కానిస్టేబుల్ ఆర్.మల్లికార్జున (ఎఆర్‌విసి-2081) కుటుంబానికి జిఆల్ల ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి ఆర్థిక సాయం అందించారు. ఇందులో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయం నందు మల్లికార్జున సతిమణి ఆర్.అశ్వినికి అడిషనల్ కార్పస్ ఫండ్ క్రింద మంజూరైన లక్ష రూపాయల చెక్‌ను అందజేశారు. అలాగే వారి కుటంఉబానికి అందవలసిన ఇతర ఆర్థిక సహాయాన్ని వీలైనంత త్వరగా వచ్చేలా చర్యలు తీసుకుంటామని ఎస్‌పి వారికి హామీ ఇచ్చారు. వారి కుటుంబానికి పోలీస్ శాఖ నిరంతరం తోడుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పితో పాటు అదనపు ఎస్‌పి ఎస్.విష్ణు, ఎఆర్ డిఎస్‌పి జడ్.విజయ్‌కుమార్, ఎఓ సుజాత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మినీ కిట్లు రైతులకు అందజేస్తాం- ఏఓ

అగళి, జూన్ 9 ప్రభాతవార్త

ప్రభుత ం నిరుపేద రైతులు సాగు చేసుకోవడానికి , లేదా వారిని ఆదుకోవడానికి వేరుశనగ మినీ కిట్లతోపాటు కంది మినీ కిట్లను కూడా అందజేస్తామని వాటిని తీసుకున్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఓ శేఖర్‌నాయక్ అన్నారు. మినీ కిట్లు తీసుకున్న రైతుల పొలాల్లో జియో ట్యాగింగ్ చేస్తారని ఇది గమనించి రైతులు వాడుకోవాలన్నారు.

# ప్రాణాలైన అడ్డుపెట్టి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేస్తాం

## - మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిరటౌన్, జూన్ 9 ప్రభాత వార్త : రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో మా ప్రాణాలైనా అడ్డుపెట్టి చంద్ర బాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేయడమే మాధ్యేయమని రాష్ట్ర తేదేపా ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. శుక్రవారం యాదవ కళ్యాణ మండపంలో భవిష్యత్తుకు గ్యారంటీ నాయకులు కార్యకర్తలతో కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబుతోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు అని తెలిపారు. భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో టీడీపీ మినీ మేనిఫెస్టో చంద్రబాబు తెలియజేశారన్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో రాష్ట్ర తేదేపా ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమలతిప్పేస్వామి, పరిశీలకులు పార్ధసారధి రెడ్డిలు మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మహానాడులో అధికారంలోకి వచ్చే లక్ష్యంతో భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో మినీ మేనిఫెస్టోని చంద్రబాబు ప్రకటించారన్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వ వైఫల్యాలను క్షే త్రస్థాయిలో ఎండగడుతూనే అధికారంలోకి వస్తే ఎలాంటి కార్యక్రమాలు చేపడుతామో ప్రజల్లోకి తీసుకెళ్లామన్నారు. అందులో ముఖ్యంగా మినీ మేనిఫెస్టోలో ఆరు కీలక పథకాలను వెల్లడించారన్నారు. ఇంతులో భాగంగా నిరుద్యోగులకు, మహిళలకు, రైతులకు టీడీపీ పెద్దపీట వేసిందన్నారు. దీనికి తోడు తెలుగు దేశంపార్టీకి ఆదినుంచి కూడా అండగా ఉన్న బిసిలకు కూడా ఈ మేనిఫెస్టోలో స్థానం కల్పించారు. 3 సిలిండర్లు ఫ్రీగా మహిళలకు జిల్లాల పరిధిలో ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం అని ప్రకటించారు. నిరుద్యోగులకు రూ.3వేలు నిరుద్యోగభృతి అందిస్తామని చంద్రబాబు కీలక హామీ ఇచ్చారన్నారు. పేదలను ధనవంతులు చేయడం పేదలను సంపన్నులను చేస్తుంది తెలుగుదేశం ప్రభుత్వం ఐదేళ్లలో పేదల ఆదాయాన్ని రెట్టింపు చేస్తుందన్నారు. బిసిలకు రక్షణ చట్టం.. బీసీలకు రక్షణచట్టం తెచ్చి వారికి అన్ని విధాలా అండగానిలుస్తుందన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే ఇంటింటికీ కనెక్షన్ ఇచ్చి నీటిని అందిస్తామన్నారు. అన్నదాత పథకం కింద రైతుకు ఏడాదికి రూ.20వేలు ఆర్థిక సాయం అందిస్తామన్నారు. మహిళా మహాశక్తి పథకం ద్వారా త్రపి కుటుంబంలో 18 ఏళ్లు నిండిన మహిళలకు స్త్రీనిధజ కింద నెలకు 1500 రూపాయలను నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమా చేయిస్తామన్నారు. తల్లికి వందనం పథకం కింద ఇంట్లో చదివే ప్రతి ఒక్కరికీ రూ.15000వేలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రాధకృష్ణ, మండల కన్వీనర్లు లక్ష్మీనారాయణ, మనోహర్, సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భక్తర్, డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షులు కృష్ణమూర్తి, కౌన్సిలర్లు ఉమాశంకర్, శ్రీనివాసులు, ప్రభావతి, శీనప ్ప, జెడ్‌పిటిసి ఉమేష్, ఎస్సి సెల్ తాలూకా అధ్యక్షుడు జయకుమార్, ఐదు మండలాల కన్వీనర్లు, కళ్లుమరి సర్పంచు గంగమ్మ నాగరాజు, తెలుగు యువత నాయకుడు తిమ్మరాజు, బెగర్లపల్లి రవి, మాజీ డీలర్లు చంద్ర, రవి, సోము, తేదేపా ఐటిడిపి నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పరిశీలకులు పార్థసారథిరెడ్డి

# భరోసా కేంద్రంలో సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఏఓ

అగళి, జూన్ 9 ప్రభాతవార్త : శనివారం జరిగే అగ్రిమీటింగ్‌ను నర్సాంబూది, మధూడి, ఆర్బికె కేంద్రాల్లో జరిగింది. సమావేశంలో ఏఓ శేఖర్‌నాయక్ మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అవసరమయ్యే వేరుశనగను సబ్సిడి ధరలతో ప్రభుత్వం అందజేస్తోందని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చంద్ర, జాన్‌పాల్, దాక్షాయిని, సాయి, వెంకటేష్, శివకుమార్ ఉన్నారు.

# అగళి తహాశీల్దారుగా సుబ్బారావు

అగళి, జూన్ 9 ప్రభాతవార్త : అగళి తహాశీల్దారుగా ఉన్న జీలాని బదిలీపై పుట్టపర్తి ఆర్డిఓ ఆఫీసుకు బదిలీ కాగా సుబ్బారావు అగళి తహాశీల్దారుగా బాధ్యతలు చేపట్టారు. అగళి రెవెన్యూ కార్యాలయంలోని డిప్యూటీ తహాశీల్దారుగా పని చేస్తున్న సుబ్బారావు తహాశీల్దారుగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సుబ్బారావు ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. ప్రజలకు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని, రెవెన్యూ పరమైన ఏ సమస్యలైనా అర్హత మేరకు పరిష్కరిస్తామని తెలిపారు.

# ప్రభుత్వ భూములు పేదలకు పట్టాలు పంపిణీ చేయండి : సిపిఐ



తహాశీల్దారుకి వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

పెనుకొండ, జూన్ 9 ప్రభాతవార్త : ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు తహాశీల్దారు స్వర్ణలతకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ.. నగర పంచాయితీ పరిధిలోని 17వ వార్డులో సర్వే నెంబర్ 668లో ప్రభుత్వ భూమిని ప్రైవేట్ వ్యక్తులు చదును చేసుకుని ఇతరులకు అమ్మడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా పేదలకు పట్టాలు పంపిణీ చేయడానికి కృషి చేయాలని కోరారు. పేదలకు ఇళ్లపట్టాలు ఇవ్వని పక్షంలో ప్రభుత్వ అవసరాల కోసం మా భూమిని వినియోగించుకోవాలని సూచించారు. బోర్డును ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిగా ప్రకటించి ఇతరులు ఎవరిని ప్రవేశించకుండా చర్యలు తీసుకోవానలి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నరసింహులు, వెంకటేషులు, కిష్టప్ప, వెంకట్రాముడు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నిరాశ్రయులను ఆదుకోవాలని ఎమ్మెల్యేకు వినతి



వినతిపత్రం అందచేస్తున్న నాయకులు

గుంతకల్లు టౌన్, జూన్ 9 ప్రభాతవార్త : నియోజకవర్గం పరిధిలోని పామిడి శివారులో నివాసాలు కోల్పోయి నిరా శ్రయులైన పేదలను ఆదుకోవాలని సిపిఐఎంఎల్ న్యూడెమొక్రసి పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డికి వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆ పార్టీడివిజన్ కమిటీ కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ పామిడి గ్రామం, కొండాపురం వెళ్లు దారిలో పొరంబోకు స్థలం సర్వేనెంబర్-1లో దాదాపు 80 మంది పేదలు గుడిసెలు వేసుకుని నివాసం వుంటున్నారు. రియల్‌ఎస్టేట్ వ్యాపారులు వారి గుడిసెలను నేలమట్టం చేయడంతో లక్షలాది రూపాయలు నష్టపోయారని పేర్కొన్నారు. విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో సానుకూలంగా స్పందించారన్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి నిరాశ్రయులకు న్యాయం చేస్తామని భరోసా ఇచ్చినట్లు తెలిపారు. వినతిపత్రం అందచేసిన వారిలో పట్టణ కార్యదర్శి చిన్నా, రైతుకూలి సంఘం నాయకులు కృష్ణ, నాయకులు యేసురత్నం, వీరనారప్ప, బాష, తదితరులు పాల్గొన్నారు.

# 99శాతం హామీలు నెరవేర్చిన జగన్‌ను మరోమారు ఆశీర్వదించండి

## -జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

## -ఉరవకొండ 11వ వార్డులో కొనసాగిన గడప గడపకు మన ప్రభుత్వం



బ్రోచర్లను అందిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, జూన్ 9 ప్రభాతవార్త : పాదయాత్ర, ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన 99శాతం హామీలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి దేనని ఆయన్ను మరోమారు ఆశీర్వదించాలని జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి కోరారు. పట్టణంలోని 11వ వార్డులో శుక్రవారం మధ్యాన్నం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగగా వారు పాల్గొన్నారు. స్థానిక పార్కు ఆంజినేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం వారు కాలనీలో పర్యటించగా స్థానికులు, వైసీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి గడప గడపకు వెళ్లిన వారు గడిచిన 4 సంవత్సరాల్లో వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ వ్యక్తిగత లబ్దిను తెలియజేసే బ్రోచర్లను లబ్దిదారులకు అందజేసి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి కొనసాగించాలంటే మరోమారు వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి జగన్ సీయం కావడం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చందా చంద్రమ్మ, సర్పంచ్ మీనుగ లలిత, ఎంపీడీఓ పి.చంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకొంటున్న దృశ్యం

# మా వార్డులో తాగునీటి సమస్యను పరిష్కరించండి

## -మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డికు విన్నవించిన 11వ వార్డు వైసీపీ నాయకులు



మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డికు వినతిపత్రం అందిస్తున్న 11వ వార్డు వైసీపీ నాయకులు

ఉరవకొండ, జూన్ 9 ప్రభాతవార్త : మా వార్డులో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డికు పట్టణంలోని 11వ వార్డుకు చెందిన వైసీపీ నాయకులు యం.జిలాన్‌బాషా, యం.రఫీక్, టౌన్ బ్యాంకు డైరెక్టర్ యం.ఇంతియాజ్‌బాషా, యం.తాషా ఖాదర్‌బాషాలు విన్నవించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మధ్యాన్నం ఆయన కాలనీలో పర్యటించారు. ఈ సందర ్బంగా ఆయన్ను మార్యదపూర్వకంగా కలిసిన వైసీపీ నాయకులు షాలువాకప్పి పూలమాలతో సన్మానించి తాగునీటి సమస్యను ఆయన దృష్టికి తెచ్చారు. వార్డులోని కొండప్పబావి వీధి వెనుక, అరబిక్ హైస్కూల్, పార్కు ఆంజినేయస్వామి ఆలయం వెనుక సమస్య తీవ్రంగా ఉందని అక్కడి నీటి సరఫరా పైప్‌లైన్‌లోకి చెట్ల వేర్లు చేరుకోవడంతో కుళాయిలకు నీరు సక్రమంగా సరఫరా కావడంలేదన్నారు. పదుల సంవత్సరాల కాలం అప్పటి జనాభాకు అనుగుణంగా క్రితం వేసిన పైప్‌లైన్ స్థానంలో కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేయిస్తే సమస్య పరిష్కారమవుతుందని కోరారు. దీంతో స్పందించిన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి తగిన చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను సూచించారు.

# రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వ వైద్యుడు ఎర్రిస్వామిరెడ్డికు గాయాలు

## -ముద్దలాపురం పెట్రోల్ బంకువద్ద కారు అదుపుతప్పడంతో ప్రమాదం



స్వల్పంగా గాయపడిన ప్రభుత్వ వైద్యులు డాక్టర్ సి.ఎర్రిస్వామిరెడ్డి

ఉరవకొండ, జూన్ 9 ప్రభాతవార్త : ఉరవకొండ రూరల్ సర్కిల్ పరిధిలోని కూడేరు మండలం ముద్దలాపురం గ్రామం వద్ద శుక్రవారం మధ్యాన్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉరవకొండకు చెందిన ప్రముఖ ప్రభుత్వ వైద్యులు డాక్టర్ సి.ఎర్రిస్వామిరెడ్డి సల్పంగా గాయపడ్డారు. ప్రభుత్వం అనంత పురం మెడికల్ కళాశాలలో పీజీ చేస్తున్న ఆయన మధ్యాన్నం తానే కారు డ్రైవ్ చేసు కొంటూ ఉరవకొండకు వస్తున్న క్రమంలో ముద్దలాపురం పెట్రోల్ బంకువద్దకు రాగానే కారు అదుపుతప్పి పెట్రోల్ బంకు ముందువైపునగల చిన్నపాటి గోడను ఢీకొట్టింది. దీంతో వెంటనే కారులోని బెలూన్ ఓపెన్ కావడంతో డాక్టర్ ఎర్రిస్వామిరెడ్డి స్వల్పగాయాలతో సురక్షితంగా బయటపడ్డారు. కూడేరు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.

# 15 రోజుల్లోపు ప్రారంభించకుంటే ఇళ్ళపట్టాలు రద్దు చేయండి- ఆర్‌డిఓ భాగ్యరేఖ

కొత్తచెరువు, జూన్ 09, ప్రభాతవార్త : నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ళు పథకం క్రింద లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇంటి స్థలాల్లో 15 రోజుల్లోపు ఎటువంటి నిర్మాణాలు ప్రారంభించకుంటే ఇచ్చిన పట్టాలను రద్దుచేయాలని పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ అధికారులకు సూచించారు. శుక్రవారం తహాశీల్దార్ కార్యాలయంను సందర్శించిన ఆమె తదుపరి హౌసింగ కాలనీల లేఔట్లను పరిశీలించారు. ఇంటి స్థలాలు పొందిన లబ్ధిదారులు ఇంకా పునాదులు సైతం వేసుకోకుండా ఉంటే అటువంటి ఇంటి స్థలాలకు సంబంధించిన పట్టాలను రద్దు చేయాలన్నారు. జగనన్న హౌసింగ్ కాలనీల్లో గృహ నిర్మాణాలు వేగవంతమయ్యేలా చూడాలని, ముఖ్యంగా లబ్ధిదారులకు ఇళ్ళనిర్మాణాలు పూర్తీ చేసుకోవాల్సిన ఆవశ్యకతను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట మండల డిప్యూటీ తహాశీల్దార్ స్వాతి, విఆర్‌ఓలు శ్రీనివాసులు, వేణు తదితరులు ఉన్నారు.

# ఆ నలుగురు సేవాసమితి ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



చెక్కు అందచేస్తున్న సమితి సభ్యులు

గుంతకల్లు టౌన్, జూన్ 9 ప్రభాతవార్త : బెంచ్‌కొట్టాలలో నివాసం వుంటున్న చెన్నకేశవులు అనే వ్యక్తి గత ఆరు నెలలుగా పక్షవాతంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న ఆ నలుగురు సేవాసమతి సభ్యులు వైద్యఖర్చుల నిమిత్తం శుక్రవారం 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు మంజుల వెంకటేష్, కోశాధికారి చంద్రమౌళి, సభ్యులు ప్రదీప్‌ఆచారి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా చెన్నకేశవులు సమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సంక్షేమ పథకాల మ్యానిఫెస్టోని ప్రతి గడపకూ తీసుకెళ్లండి

## - టీడీపీ శ్రేణులకు పరిటాల శ్రీరామ్ సూచన



మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

ధర్మవరం, జూన్ 9, ప్రభాతవార్త: మహానాడు వేదికగా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మ్యానిఫెస్టో మనకు ఆయుధం లాంటిదిని ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యలయంలో పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. పార్టీ పరిశీలకులు, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహానాడులో ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ సంక్షేమ పథకాల గురించి నాయకులు వివరించారు. మ్యానిఫెస్టో ద్వారా ఎవకెవరికి ఎ విధంగా లబ్ధిచేకూరనుందని ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ వివరించారు. మహాశక్తి, యువగళం, అన్నదాత, ఇంటింటికి సురక్షిత మంచినీరు, బీసీలకు రక్షణ చట్టం పూర్ టు రిచ్ పథకాల గురించి కూలకసంగా చెప్పారు. ఈ మినీ మ్యానిఫెస్టోను నాయకులు, కార్యకర్తలు గ్రామ గ్రామాన ప్రతి ఇంటికి తీసుకెళ్లాలన్నారు. ఇందుకు సంబందించిన కరపత్రాలు తీసుకోని ఏ పథకం ద్వారా ఎంత అబ్ది చేకూరుతుంది, మీ భవిష్యత్తు కోసం చంద్రబాబు తీసుకోన్న నిర్ణయాలను పూర్తిగా వివరించాలన్నారు. రానున్న రోజుల్లో పూర్తి మ్యానిఫెస్టో వస్తుందని చెప్పాలన్నారు. ఎన్నికల యుద్ధంలోకి దిగుతున్న మనకు చంద్రబాబు మ్యానిఫెస్టో ద్వారా ఒక ఆయుధాన్ని ఇచ్చారన్నారు. ఈ ఆయుధం ద్వారానే వైసీపీని మట్టికరపించాలని పిలుపునిచ్చారు. మరోవైపు వైసీపీ నాయకులు పరిటాల శ్రీరామ్ గెలిస్తే ఏదో జరుగుతుందనే భయాన్ని సృష్టిస్తున్నారు. ఓ విధంగా చెప్పాలంటే అది నిజమేనని ధర్మవరంలో ఇప్పటి వరకు జరుగుతున్న బెదిరింపులు, వసూళ్లు, రియల్ ఎస్టేట్ బ్లాక్ మెయిళ్లు, సామాన్యులపై దౌర్జన్యాలు చేసే వారికి పాతాళంలోకి తొక్కే బాధ్యత శ్రీరామ్ తీసుకుంటారన్నది నిజమేనని స్పష్టం చేశారు. ఇక నుంచి నాయకులు, కార్యకర్తలు నిత్యం జనంలో ఉండాలని శ్రీరామ్ సూచించారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్‌రెడ్డి, చిగిచెర్ల ఓబిరెడ్డి, రాఘవరెడ్డి, అంబటి సనత్ కుమార్, జంగం నరసింహులు, చింతపులును పేద్దన్న, భోగి నాగేంద్రరెడ్డి, మహేష్ చౌదరి, బోయ రవిచంద్ర, కేసిఆర్ శ్రీనివాసులు, పనికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాను

## - నూతన మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి



గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

ధర్మవరం, జూన్ 9, ప్రభాతవార్త: మున్సిపల్ చైర్మన్‌గా కాచర్ల లక్ష్మి శుక్రవారం మున్సిపల్ కార్యలయంలో తన పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్బంగా తొలుత శివానగర్లో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్యర్యంలో ప్రత్యేక ప్రాజలను చైర్మన్ కాచర్ల లక్ష్మి, భర్త కాచర్ల అంజి నిర్వహించారు. ఈ పూజలో వైస్ చైర్మన్లు భాగ్యలక్ష్మి, పెనుజూరు నాగరాజు, మాజీ వైస్ చైర్మన్లు చంద్రమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్‌లతో పాటు పట్టణ వార్డు కౌన్సిలర్లు కూడా పాల్గొన్నారు. అనంతరం వందలాది మంది అభిమానులు, శ్రేయేభిలాసులు, వైసీపీ నాయకులు, కార్యకర్తల నడుమ భారి ర్యాలీగా రావడం జరిగింది. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే కేతిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మికి అభిమానులు గజమాలలతో పూల వర్షముతో ఘన స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాలు, కేరళ వాయిద్యాల నడుమ టపాసులను పేలూస్తూ, ర్యాలీని విజయవంతం చేయుటలో వారికి వారే సాటిగా నిలచారు. అనంతరం చైర్మన్ కాచర్ల లక్ష్మి మాట్లాడుతూ ఈ చైర్మన్ పదవికి ఎమ్మెల్యే, కౌన్సిలర్ల సహకారంతో, ప్రత్యక్షంగా పరోక్షంగా సహకారాలు అందించిన నాయకులకు, కార్యకర్తలు ప్రోత్సహం అందించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశ పేట్టిన సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేర్చేందుకు, అన్ని వర్గాల ప్రజలకు సయన్యాయమును చేయుటలో తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే మార్గదర్శనముతో కౌన్సిలర్లు, కో-అప్షన్ మెంబర్ల సహకారంతో పట్టణ అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. వార్డు ప్రజలు తమకున్న సమస్యలను నేరుగా గాని, కౌన్సిలర్ల ద్వారా గాని తెలియజేస్తే పరిష్కరిస్తానని వారు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జ్ నాయకులు, వందలాది మంది కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# వారాహి యాత్రను విజయవంతం చేయండి

## - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి



రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి

ధర్మవరం, జూన్ 9, ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రజల కష్టాలను తెలుసు ఓవడానికి ఈ నుల 14వ తేతీన ఈస్ట్ గోదావరి జిల్లాలో జరిగే వారాహి యాత్రను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి కోరారు. అనంతరం ఆయన స్వగృహ:లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ వారాహి యాత్రలో భాగంగా నాకు ప్రతిపాడు నియోజకవర్గం ఇంచార్జ్‌గా ఇవ్వడం నేను అదృష్టంగా భావిస్తున్నాను అని మనోహర్ గారికి, పవన్ కళ్యాణ్ గారికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో వైస్ జగన్మోమన్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అవినీతి పాలన ప్రజల్లోకి తీసుకేళ్లెందుకు ఈ యాత్ర మొదలు పెట్టామని అన్నారు. ప్రజల ముందుకు వస్తున్న పవన్ కళ్యాణ్‌ను ఆశీర్వదించి, ఈ యాత్రను విజయవంతం చేయాలని మీడియా ముఖంగా ప్రజలను కోరారు.

# వేర్వేరుచోట్ల చోరీలు

గుత్తి, జూన్ 9 ప్రభాతవార్త : పట్టణంలో వేర్వేరు చోట్ల శుక్రవారం తెల్లవారుజామున చోరీలు జరిగాయి. అనంతపురం రోడ్డులోని శ్రీనివాసులు అనే వ్యక్తికి చెందిన చికెన్ సెంటర్‌లో 10 వేల రూపాయలను అగంతకులు చోరీ చేశారు. అదేవిధంగా రైల్వేస్టేషన్ సమీపంలో వెంకటేష్ అనే వ్యక్తికి చెందిన మోటర్‌సైకిల్‌ను అపహరించారు. ఆయా సంఘటనలపై బాధితులు పోలీసులను ఆశ్రయించారు.

# కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగులకు జీతాలు విడుదల చేయండి

అమరాపురం, జూన్ 9, ప్రభాతవార్త: అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల వ్యాప్తంగా అవుట్‌స్సోర్సింగ్ పద్ధతిలో జిల్లా వ్యిప్తంగా కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న వాచ్‌మెన్ ఉద్యోగులకు తక్షణమే జీతాలు విడుదల చేయాలని సిఐడియూ మండల కార్యదర్శి మహబూబ్ ఖాన్, ఎస్‌ఎఫ్ఐ నాయకుడు నాగభూషన్ పేర్కోన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తహాశీల్దార్ కార్యలయల్లో 63 మంది కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న కూడా సంబందిత ఉద్యోగులకు జీతాలు లేని పరిస్థితులు నెలకోన్నాయి తక్షణం సంబందిత యాజమాన్యం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి 24 నెలల జీతాలను విడుదల చేసి అదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపైన పెనుభారం

కదిరి, జూన్ 9 ప్రభాతవార్త



మాట్లాడుతున్న బడా సుబ్బిరెడ్డి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధిని విస్మరించి పన్నుల రూపంలో పెను భారం మోపుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బడా సుబ్బిరెడ్డి ఆరోపించారు. శుక్రవారం సీపీఎం పార్టీ కార్యాలయంలో జగన్‌మోహన్ అధ్యక్షతన పట్టణ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వివిధ రకాల అంశాలపై చర్చించిన అనంతరం బడా సుబ్బిరెడ్డి మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న వైకాపసా గత సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీని విస్మరించారని ఆరోపించారు. ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజేషన్ చేస్తామని హామీ ఇచ్చిన జగన్ ఎందుకు మాట తప్పారని డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు రోజురోజుకు పెంచుతున్నారని విమర్శించారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను ఊరించడం తప్పా అభివృద్ధి కార్యక్ర మాలు కనుమరుగయ్యాయని తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి జివన్. నరసింహులు, రామ్మోహన్, బాబ్‌జాన్, సాంబశివ, ముస్తక్, ఫైరుజ్, శాంతిభాయి, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

కదిరి, జూన్ 9 ప్రభాతవార్త



ఎంఈఓకు వినతిపత్రం అందజేస్తున్న ఎన్ఎస్‌యుఐ నాయకులు

వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యుఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం పట్టణంలోని ఎంఈఓ చెన్నకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి అక్రమ అడ్మిషన్లు చేప డుతూ వేలాది రూపాయలు కార్పోరేట్ విద్యా సంస్థలు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. విద్యాశాఖ అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పందిచని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నాయకులు పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పనుల్లో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు

### - ఏపి ఎన్ఎస్ ఐడిసి ఈఈ లక్ష్మికాంత్‌రెడ్డి

కదిరి, జూన్ 9 ప్రభాతవార్త



కాంక్రీట్ పనులను పరిశీలిస్తున్న ఈఈ లక్ష్మికాంత్‌రెడ్డి

ఆసుపత్రి నిర్మాణపు పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని ఏపి ఎన్ఎస్ ఐడిసి ఈఈ లక్ష్మికాంత్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కదిరి మున్సిపాలిటీలోని రూ.17 కోట్లతో నిర్మాణం చేపడుతున్న ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి పనులను ఆయన తనిఖీ చేశారు. కాంక్రీట్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఈ లక్ష్మికాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. సత్యసాయి జిల్లాలో మడకశిర, పెనుకొండ, నల్లమాడ, తనకల్లు, కొత్తచెరువు, ధర్మవరం, కదిరి ప్రాంతాల్లో నాబార్డు పథకం కింద సుమారు రూ.65 కోట్ల రూపాయల పనులు జరుగుతున్నాయని, మడకశిర ఆసుపత్రి భవనం అర్థాంతరంగా ఆగిందని పెనుకొండ, నల్లమాడ, తనకల్లు భవనాలు చివరిస్థాయిలో ఉన్నాయన్నారు. జూన్ మాసం కల్లా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఈఈ తెలిపారు. ఈఈతోపాటు డిఈ గోపాలకృష్ణ, కాంట్రాక్టర్ సురేష్‌బాబు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి వైద్యసేవలు అందుబాటులో ఉండాలి

### ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీచేసిన ట్రైనీ కలెక్టర్

బుక్కరాయసముద్రం, జూన్ 9 ప్రభాతవార్త



వైద్యసిబ్బందికి సూచనలు ఇస్తున్న ట్రైనీ కలెక్టర్

సామాన్య ప్రజలకు ఆరోగ్యసేవలు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండాలని ట్రైనీ కలెక్టర్ నాగజ్యోతి అన్నారు. శుక్రవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని కొర్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖిచేశారు. ఈ సందర్భంగా వారు గర్భవతుల వివరాల, పిఎంఎస్ఎంఎ గురించి అడిగి తెలుసు కున్నారు. హైరిస్క్ గర్భవతుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని వైద్యసిబ్బందిని ఆదేశించారు..డెలివరీస్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా రెడ్డిపల్లి సచివాలయంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఫిజీషియన్ సేవలు గురించి ఆరా తీశారు ఫ్యామిలి ఫిజీషియన్ సేవలు డయాబెటిస్, రక్తపోటు, జనరల్ ఓపి, అనీమియా, దీర్ఘకాలిక జబ్బులు, ఉన్నవారిగురికి అందిస్తున్న సేవలు ఆన్లైన్ లో ఎప్పటికప్పుడు చేస్తున్నా రాలేదాని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు కేశవర్ధనరెడ్డి, క్రిష్ణనాయక్, మెడికల్ ఆఫీసర్ స్వాతిలక్ష్మి, సుజాత, శ్రీహర్ష, వినోద్, వైసిపి నాయకులు బాలనాగిరెడ్డి, వైద్యసిబ్బంది తదితిరులు పాల్గొన్నారు.

## బళ్లారిలో నేటి నుంచి కేపీఎస్సీ పరీక్షలు

### - పరీక్షా కేంద్రాల వద్ద 200 మీటర్ల వరకు నిషేధాజ్ఞలు జారీ..... జిల్లాధికారి

బళ్లారి, జూన్09, ప్రభాతవార్త ; ఈనెల 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు కర్ణాటక లోకసేవా కమిషన్(కేపీఎస్సీ) 2021 సంవత్సరానికి సంబంధించి ద్వితీయ సెషన్ డిపార్ట్‌మెంట్ పరీక్షలు జరగనున్నట్లు, పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో సీఆర్‌పీసీ కాలం 144 కింద నిషేధాజ్ఞలు జారీ చేస్తూ జిల్లా మెజిస్ట్రేట్, జిల్లాధికారి పవన్ కుమార్ మాలపాటి ఆదేశాలు జారీ చేశారు.



జిల్లాధికారి పవన్‌కుమార్ మాలపాటి

శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. నగరంలోని మున్సిపల్ జూనియర్ కళాశాలలో ఈ పరీక్షలు జరుగుతాయని తెలిపిన జిల్లాధికారి, పరీక్షలు కట్టుదిట్టంగా శాంతియుతంగా జరిపే దృష్టితో పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో నిషేధాజ్ఞలు జారీ చేస్తున్నట్లు చెప్పారు. చుట్టుపక్కల ఉన్న జిరాక్స్ కేంద్రాలను కూడా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మూసివేయాలని ఆదేశించినట్లు, అనుమానస్పదంగా వ్యక్తుల సంచారం, గ్రూపులుగా నిలబడి ఉండడం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలు రైతులందరికీ చేరాలి

### - వ్యవసాయ అధికారి వెంకటేశ్వర ప్రసాద్

రాప్తాడు, జూన్ 9 ప్రభాతవార్త



సమావేశంలో పాల్గొన్న ఎంపిపి, మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి

ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలు రైతులందరికీ చేరేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వ్యవసాయ అధికారి వెంకటేశ్వరప్రసాద్ తెలిపారు. మండల కేంద్రంలోనే ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం వ్యవసాయ అధికారి వెంకటేశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి మండల కన్వీనర్ జూటూరు శేఖర్ వ్యవసాయ బోర్డు చైర్మన్ కేశవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాగులో అధిక దిగబడులు సాధించే విధంగా వ్యవసాయ సలహామండలి సభ్యులు ద్వారా రైతులకు తగు సూచనలుచేయడం ద్వారా రైతులు అధిక దిగుబడులను సాధిస్తారని తెలిపారు. రైతులకు నాణ్యమైన వేరుశనగ అందిస్తున్నామని తెలిపారు. రైతులకు నాణ్యమైన వేరుశనగ అందిస్తున్నామని తెలిపారు. సకాలంలో ఆర్‌బిల ద్వారా ఎరువులు, పురుగు మందులు అందజేసే విధంగా సభ్యులతో చర్చించడం జరిగింది. అదే విధంగా ప్రస్తుత పంటలపై చీడపీడ నివారణలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు వివిధ శాఖ అధికారులు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ సోనీ తదితరులు పాల్గొన్నారు.

## గర్భవతులకు చికిత్సలు

తనకల్లు, జూన్ 9, ప్రభాతవార్త:



గర్భవతులకు భోజనం వడ్డిస్తున్న డాక్టర్ వెంకటరమణ

ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ (పిఎంఎస్ఎంఎ) పథకం క్రింద మండలంలో ప్రతి నెల 9వ తేదిన గర్భంతో ఉన్న స్త్రీలకు నాణ్యమైన యాంటినేటల్ కేర్ సేవలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ ఆధ్వర్యంలో 80 మంది గర్భవతులకు చికిత్సలు అందించారు. గర్భవతులకు చికిత్సలు అందించారు. గర్భవతులకు హిమోగ్లోబిన్, బిపి, షుగర్ వంటి పరీక్షలు నిర్వహించి హిమోగ్లోబిన్ తక్కువ ఉన్న గర్భవతులకు ఐరన్ సుక్రోజ్ ఇంజక్షన్లు వేసి మందులు అందజేశారు. అదేవిధంగా స్కానింగ్ అవసరం ఉన్న గర్భవతు లకు ప్రభుత్వం తరుపున స్కానింగ్‌కు రెఫర్ చేయడం జరిగింది. అదేవిధంగా గర్భవతులకు ఉచిత భోజన వసతి కల్పించడం జరిగింది. పిఎంఎస్ఎం కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ ఓబులేష్, సూపర్‌వైజర్లు, స్టాఫ్ నర్సులు, ఎంఎస్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్‌లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## అతిసార వ్యాధిపై అవగాహన

తనకల్లు, జూన్ 9, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని బాల సముద్రం గ్రామం నందు కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వెంకట రమణ, డాక్టర్ సి.శివ నారాయణ రావు ఆధ్వర్యంలో ఆధ్వుత అతిసార వ్యాధి నియంత్రణ పక్షోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కొక్కంటి వైద్యాధికారులు మాట్లాడుతూ 0-5 సంవత్సరాల పిల్లలో అతిరావ్యాధి వల్ల మరణాలు ఎక్కువగా ఉన్నందున దానిని నివారించుటకు ఐడిసిఎఫ్ కార్యక్రమం ద్వారా ఆశాలు, ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి సర్వే చేసి అతిసార లక్షణాలు గల పిల్లలను గుర్తించి ఓఆర్ఎస్ ప్యాకెట్స్, జింక్ మాత్రలను ఇచ్చి వారిని పిహెచ్‌సి రిఫర్ చేయడం, తల్లులు, పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, చేతుల పరిశుభ్రత, ఇంటి వద్ద ఓఆర్ఎస్ ద్రావణం తయారీ విధానం గురించి అవగాహన కల్పించెదరు అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కొక్కంటి వైద్యాధికారి డాక్టర్ శివనారాయణ రావు, సూపర్‌వైజర్ సూర్యనారాయణ, హెల్త్ అసిస్టెంట్‌లు షఫియా, షబ్బీర్, ఎంఎల్‌హెచ్‌పి మమత, ఆశ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## చిరుధాన్యాల సాగుతో రైతులకు అధిక లాభాలు - ఎడిఏ సత్యనారాయణ

ఓబుళదేవరచెరువు, జూన్ 9, ప్రభాతవార్త : చిరుధాన్యాల సాగుతో రైతులు అధిక దిగుబ డులతో పాటు ఎక్కువ లాభాలు పొంద వచ్చునని కదిరి వ్యవసాయ సహాయ ఉప సంచాలకులు సత్యనారాయణ రైతులకు సూచించారు.



మాట్లాడుతున్న ఎడిఏ

స్థానిక ఆర్బీకేలో శుక్రవారం మండల వ్యవసాయ అధికారి ఇలియాజ్ అహమ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యవసాయ సలహా మండలి సమావేశానికి ఎడిఏ, మండల అగ్రి బోర్డ్ ఛైర్మెన్ లక్ష్మిరెడ్డిలు ముఖ్య అతిథిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎడిఏ మాట్లాడుతూ చిరుధాన్యాల ప్రాముఖ్యతను తెలిపేందుకు 2023 సంవత్సరాన్ని కేంద్ర ప్రభుత్వం చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిందన్నారు. చిరుధాన్యాలైన జొన్నలు, రాగులు, సజ్జలు, కొర్రలు, సామలు, అరికెలు, ఊదలు తదితర వాటిలో ఐరన్, మెగ్నీషియం, భాస్వరం ఖనిజాలతో పాటు కొవ్వు తక్కువ శాతం ఉంటుందన్నారు. చిరుధాన్యాల పైపొరల్లో ఉన్న ఫైటో న్యూట్రియంట్స్ ఆరోగ్య రక్షణకు ఎంతోగానో ఉపయోగపడతాయనా న్నరు. వీటి సాగుకు తక్కువ పెట్టుబడులతో ఎక్కువ అదాయాన్ని ఇస్తుందన్నారు. కావున రైతులు చిరుధాన్యాల వైపు మగ్గు చూపి విరివిగా సాగు చేయాలని కోరారు. అవసరం ఉన్న ప్రతి రైతుప్రభుత్వం అందించే రాయితీ వేరుశనగ విత్తనాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేరుశనగ పంటలో ఏడు సాలల్లో ఒక సాలు కంది వేసుకోవాలన్నారు. వేరుశనగ పంట సాగు చేసిన ప్రతి రైతు ఆర్బీకే అధికారులను సంప్రదించి పంటనోమోదును తప్పనిసరిగా చేయించుకోవాలని తెలియచేశారు. అనంతరం అగ్రి బోర్డు చైర్మెన్ లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ చివరి రైతు వరకూ సబ్సిడీ వేరుశనగను అందిస్తామన్నారు. ఎలాంటి అవకతవకలకు అస్కారం లేకుండా పంపిణీ మొత్తం పారదర్శకంగా చేపడతామనా న్నరు. ఈ సమావేశంలో సిరికల్చర్ టెక్నికల్ ఆఫీసర్ చంద్రశేఖర్, రైతులు, ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణకు ప్రజలంతా సహకరించండి

### - ప్రభుత్వ పాఠశాలలో నాడు-నేడు పనులు త్వరితగతిన పూర్తి చెయ్యాలి - కమిషనర్ జి.రమణారెడ్డి, ఎఫ్ఎసి

అనంతపురం, జూన్ 9 ప్రభాతవార్త



మాట్లాడుతున్న కమిషనర్ రమణారెడ్డి

క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యచరణలో భాగంగా అనంతపురం నగర పాలక సంస్థ ప్రణాళికాబద్దంగా నిర్వహిస్తున్న డోర్ టు డోర్ చెత్త సేకరణలో తడి, పొడి చెత్తను విడివిడిగా అందించి మరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు ప్రజలంతా బాధ్యతగా సహకరించాలని కమిషనర్ రమణారెడ్డి కోరారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక పలు డివిజన్లలో జరుగుతున్న చెత్త సేకరణ పనులను నగర పాలక సంస్థ కమిషనర్ శుక్రవారం ఉదయం పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ప్రజారోగ్య అధికారి గంగాధర్‌రెడ్డి, ఈఈ చంద్రశేఖర్, ఏఈ బాబావలి, సచివాలయ కార్యదర్శిలు పాల్గొన్నారు. అదే విధంగా డా.బిఆర్.అంబేద్కర్ పాఠశాల, శ్రీకృష్ణదేవరాయ ఉన్నత పాఠశాలలో నాడు నేడు పనులను పూర్తి చేయాలని ఆదేశించారు.

## వేములపాడులో ఉపాధి పనులను పరిశీలించిన ఎంపిడిఒ

యాడికి, జూన్ 9 ప్రభాతవార్త



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎంపిడిఒ లక్ష్మినారాయణ

మండలంలోని వేములపాడు గ్రామం వద్ద జరుగుతున్న ఉపాధి పనులను శుక్రవారం ఎంపిడిఒ లక్ష్మినారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సౌకర్యాలను వినియోగించు కుంటున్నారా లేదా అని కూలీలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ సచివాలయానికి చేరుకుని రికార్డులను పరిశీలించారు. అభివృద్ధికి ఆటంకం లేకుండా సచివాలయంకు వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సచివాలయం ఉద్యోగులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఒ రమేష్, ఇఒఆర్‌డి వెంకటేష్, క్షేత్రసహాయకులు, ఉపాధి కూలీలు, సచివాలయం ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు అనుమానాస్పద మృతి

యాడికి, జూన్ 9 ప్రభాతవార్త



మృతి చెందిన రైతు శ్రీనివాసరెడ్డి

మండలంలోని చందన గ్రామానికి చెందిన శ్రీనివాసరెడ్డి అనే రైతు శుక్రవారం అనుమానాస్పదస్థితిలో మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. శ్రీనివా సరెడ్డికి తన అన్న కుమారుడు రవికుమార్‌రెడ్డికి భూమి విషయంలో గత కొన్ని సంవత్సరాలుగా వివాదాలు వున్నట్లు దీనిపై కోర్టును ఆశ్రయించినట్లు, శ్రీనివాసరెడ్డికి చెందిన భూమిని విషయంలో రవికుమార్‌రెడ్డి అతని తమ్ముడు, తల్లి సులోచనమ్మలు దౌర్జన్యంగా తన అరటితోటను రవికుమార్‌రెడ్డి నాశనం చేశారని ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. దీనిపై కేసు నమోదు అయిందని, అయినప్పటికి రవికుమార్‌రెడ్డి, వారి కుటుంబసభ్యులు శ్రీనివాసరెడ్డిని మానసికంగా క్షోభకు గురిచేశారని, గురువారం శ్రీనివాసరెడ్డి భూమిసాగు చేసుకునే విషయంలో రవికుమార్‌రెడ్డి అభ్యంతరం తెలిపినట్లు అంతేకాకుండా శుక్రవారం ఉదయం సులోచనమ్మ భూమి విషయంలో శ్రీనివాసరెడ్డి కుటుంబసభ్యులను దుర్భాషలాడారని, అయితే పచ్చారుమేకలపల్లికు వెళ్లే రైతు రాజేశ్వర్‌రెడ్డి అరటితోటలో అపస్మారకస్థితిలో పడి వున్నా డని, శ్రీనివాస్‌రెడ్డి కుమారుడు రాజశేఖర్‌రెడ్డికి తెలియడంతో యాడికి ప్రభుత్వాసుపత్రికి తరలి ంచారు. అప్పటికే శ్రీనివాస్‌రెడ్డి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. శ్రీనివాస్‌రెడ్డి మృతిపై విచారణ చేపట్టాలని, ఆయన మృతికి కారకులైన రవికుమార్‌రెడ్డి, అతని తమ్ముడు అతని తల్లి సులోచనమ్మపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు అందినట్లు ఎస్ఐ తెలిపారు.

## పిసిపిఎన్‌డిటి 1994 చట్టంపై అవగాహన సదస్సు

పెద్దపప్పూరు, జూన్ 9 ప్రభాతవార్త



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

సమాజంలో స్త్రీ, పురుషులు ఇరువురు సమానమే స్త్రీ పురుషుల మధ్య ఏ వివక్ష వుండకూడదని నిజానికి పురుషుని కంటే స్త్రీ ఏ విషయంలో తక్కువ కాదని అందుకే ఈనాడు అన్ని రంగాల్లోను స్త్రీలు పురుషులతో పోటీ పడుతున్నారని జిల్లా మాస్ మీడియా అధికారి భారతి పేర్కొన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం పిసిపిఎన్‌డిటి 1994 చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన సమాజంలో ఆడ శిశువు పట్ల అనాధారణ ఇంకా తగ్గలేదన్నారు. ఈ అసమానతలు తొలగించడానికి భారత ప్రభుత్వం 1994 గర్భస్థ పండి పరీక్ష ప్రక్రియ నియంత్రణ మరియు దుర్వినియోగం నివారణ చట్టం అమలులోకి తెచ్చిందన్నారు. ఈ చట్ట ప్రకారం పుట్టబోయే బిడ్డ మగ, ఆడ అని ఎవరైనా ప్రభుత్వ వైద్యులుగాని, ప్రైవేటు వైద్యులు గాని స్కానింగ్ చేసేటప్పుడు చెప్పిన యెడల వారు చట్టప్రకారం శిక్షార్హులన్నారు. ఈ చట్టాన్ని అతిక్రమిస్తే మూడు సంవత్సరాలు జైలు శిక్ష అదే తప్పును మరొకసారి చేస్తే ఐదు సంవత్సరాల జైలుశిక్ష, 50 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. అయినా చట్టాన్ని అతిక్రమించిన ఎడల వారి రిజిస్ట్రేషన్‌ను శాశ్వతంగా రద్దు చేస్తారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి ఉషారాణి, డిప్యూటి డెమో త్యాగరాజు, హెల్త్ ఎడ్యుకేటర్ సుబ్రమణ్యం, లీగల్ అడ్వైజర్ రాణి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భారతి, ఆరోగ్య పర్యవేక్షకులు శర్మాస్‌వలి, లక్ష్మీకుమారి, ఆరోగ్యకార్యకర్తలు, ఆశాకార్య కర్తలు పాల్గొన్నారు.

## గర్భవతులు క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవాలి

యల్లనూరు, జూన్ 9 ప్రభాతవార్త



హాజరైన గర్భవతులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

గర్భవతులు క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకోవాలని తిమ్మం పల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ కీర్తన పేర్కొన్నారు. తిమ్మం పల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో శుక్రవారం వైద్యాధికారి ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఇందులో భాగంగా హాజరైన 43 మంది గర్భవతులకు వైద్యప రీక్షలు నిర్వహించారు. అనంతరం గర్భవతులు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, జాగ్రత్తలు, సూచనలు తదితర విషయాలను వివరించారు. అదేవిధంగా వ్యక్తిగత పరిశుభ్రత, తల్లి పాల ప్రాముఖ్యత, రక్తహీనత వల్ల కలిగే నష్టాలు, ప్రభుతాసుపత్రిలో జరిగే ప్రసవాల యొక్క ప్రాముఖ్యత గురించి, ఫ్యామిలీ ప్లానింగ్ టెంపరరీ మెథడ్, ఐడిసిఎఫ్ ప్రోగ్రాం గురించి తెలియచేశారు. రక్తహీ నత కలిగిన గర్భవతులకు ఐరన్ మాత్రలు పంపిణీ చేశారు. వైద్యప రీక్షలకు హాజరైన గర్భవతులకు భోజన సదుపాయాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ వీరనారాయణ, ధరంసింగ్, సూపర్‌వైజర్ విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్లు భాస్కర్, ప్రతాప్‌రెడ్డి, దిలీప్, ల్యాబ్ టెక్నీషియన్ హరి కృష్ణ, ఎంఎల్‌హెచ్‌పి, ఎఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి



వధూ వరులను ఆశీర్వదిస్తున్న కేతిరెడ్డి సాయి ప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, జూన్ 9 ప్రభాతవార్త

అనంతపురంలోని విద్యుత్ కళా భవనంలో శుక్రవారం జరిగిన భీమి శెట్టి శ్రీ నివాస్, సాయిప్రవల్లికల వివాహ మహోత్సవానికి తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయు డు కేతిరెడ్డి సాయిప్రతా ప్‌రెడ్డి ము ఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనం తపురం నగర వైఎస్ఆర్‌సిపి మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి ఆహ్వానం మేరకు ఆయన వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వ దించారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## పాలిటెక్నిక్ విద్యార్థులు శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోండి

నార్పల రూరల్, జూన్ 9 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 12 నుండి ఓరింటేషన్ శిక్షణా తరగతులు ఏర్పాటు చేసిందని కళాశాల ప్రిన్సిపాల్ దేవిడ్ శుక్రవారం తెలిపారు. 2023 విద్యాసంవత్సరానికి పాలిటెక్నిక్‌లో ప్రవేశం కొరకు పాలిటెక్నిక్ పరీక్ష వ్రాసి సర్టిఫికెట్ వేరిఫికేషన్ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ప్రభుత్వం ఉచితంగా ఓరియంటేషన్ శిక్షణా తరగతులు ఏర్పాటు చేసిందన్నారు. ఈ 12 నుండి 24వతేదీ వరకు రెండు వారాల పాటు ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తామన్నారు. శిక్షణా తరగతుల మొదటి రోజు తల్లిదండ్రులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశామన్నారు. ఈ ఓరింటేషన్ శిక్షణా తరగతుల వెల్లే విద్యార్థులు ఈ నెల 12న తమ తల్లిదం డ్రులను తప్పనిసరిగా కళాశాలకు తీసుకెళ్లాలన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియచేశారు.

## ఏపిఆర్‌జెసి ప్రవేశపరీక్షలో విజన్ విద్యార్థుల ప్రభంజనం

యాడికి, జూన్ 9 ప్రభాతవార్త



మల్లికార్జునరావు, స్వాతి, లోకేష్,



సాయిజశ్వంత్‌పార్థు, శ్రీనిధికుమార్, నాగేష్

ఏపి రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రవే శపరీక్షలో యాడికి విజన్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచారు. ఇందులో మల్లికార్జునరావు రాష్ట్రస్థా యిలో 27వర్యాంకు, స్వాతి 46వ ర్యాంకు, లోకేష్ 342వ ర్యాంకు, సాయి జశ్వంత్ పార్థు 774వ ర్యాంకు, శ్రీనిధి కుమార్ 780వ ర్యాంకు, నాగేష్ 1309వ ర్యాంకు, కృష్ణ చేతన్ 1537వ ర్యాంకుతో సీట్లు సాధించినట్లు విజన్ పాఠశాల కరస్పాండెంట్ విశ్వనాథ్ తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్‌తో పాటు విజన్ పాఠశాల యాజమాన్యం అభినందించారు.

## శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారికి కుంకుమార్చనలు

తాడిపత్రిఅర్బన్, జూన్ 9 ప్రభాతవార్త

పట్టణంలోని పురాతన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో వెలసిన శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారికి శుక్రవారం అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారిని ప్రత్యేక పూలతో అలంకరించారు. అదేవిధంగా శ్రీబుగ్గ రామలింగేశ్వరస్వామికి అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామిలు పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు శంకరయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు.

## సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిఎల్‌డిఒ

పెద్దపప్పూరు, జూన్ 9 ప్రభాతవార్త



సచివాలయం సిబ్బందితో మాట్లాడుతున్న డిఎల్‌డిఒ ఓబులమ్మ

మండలంలోని పెద్దపప్పూరు -1, నరసాపురం, పసలూరు గ్రామాల్లోని సచివాలయాలను డివిజనల్ లెవల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (డిఎల్‌డిఒ) ఓబులమ్మ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సచివాలయాల్లో సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. ఇందులో భాగంగా రికార్డులను పరిశీలించారు. వైఎస్ఆర్ బీమా నమోదు, రెన్యువల్ మరియు మిషన్ లైఫ్, ఆధార్ ఎన్‌రోల్‌మెంట్‌ను పరిశీలించారు. సచివాలయం సిబ్బంది బయోమెట్రిక్ హాజరు వేయకపోయినా, యూనిఫాం ధరించకపోయినా, స్పందన కార్యక్రమంలో పాల్గొనకపోయినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రామకృష్ణ, ఇఒఆర్‌డి కమలాబాయి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కేంద్రాలను పరిశీలించిన డిప్యూటి తహశీల్దార్

యాడికి, జూన్ 9 ప్రభాతవార్త



రికార్డులను పరిశీలిస్తున్న డిప్యూటి తహశీల్దార్ సూర్యనారాయణ

మండలంలోని రాయలచెరువు గ్రామంలోని అంగన్‌వాడి-4,7 కేంద్రాలను శుక్రవారం డిప్యూటి తహశీ ల్దార్ సూర్యనారాయణ పరిశీలించారు. అంగన్‌వాడి కేంద్రంలో గల రికార్డులను పరిశీలించి ప్రభుత్వ నిబంధనల మేరకు పిల్లలకు ప్రభుత్వం అవలంభిస్తున్న మెనూ ప్రకారం పౌష్టికాహారం పంపిణీ చేయాలని, ఎండల తీవ్రత దృష్ట్యా బయట తిరగకుండా పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని ఆయన పలు సూచనలు, సలహాలు అందించారు.

## తిమ్మప్ప స్వామి దేవాలయం గోపురం నిర్మాణానికి 6 లక్షల ఇరాళం..

### - ప్రకటించిన తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, గంగుల భానుమతి

అనంతపురం, జూన్ 9 ప్రభాతవార్త బ్యూరో



రాతిదూళపు ఎద్దుల పోటీలను ప్రారంభిస్తున్న వైసీపీ నాయకులు గంగుల భానుమతి



దేవళ్ల మురళ్ళకి విరాళం అంద చేస్తున్న దృశ్యం

కనగానపల్లి మండలం మద్దెల చెరువు గ్రామంలో వెలిసిన తిమ్మప్ప స్మాఇ ఆలయ గోపురం నిర్మాణానికి రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గంగుల భానుమతి రూ.6 లక్షల విరా ళం ప్రకటించారు. వుక్రవారం గ్రామంలో తిమ్మప్పస్వామి పరుష వేడుకలు జరిగాయి. విరాళం మొత్తాన్ని గంగుల భానుమతి, వైఎస్ఆర్‌సిపి నాయకులు చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా రాతిదూళం పోటీలు జరిగాయి. తోపుదుర్తి చెన్నయ్య వృషబాలు ప్రథమ స్థానం, గంగవరం గురు వృషభాలు రెండోస్థానం, కుర్లపల్లి శీను వృష భాలు మూడో స్థానంలో నిలిచాయి. విజేతల కు గంగుల భాను మతి, వైఎస్ఆర్‌సిపి నాయకుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్, ఎంపిపి, జడ్పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెండింగ్ ఫైల్స్‌ను త్వరిత గతిన క్లియర్ చేయండి - సిబ్బందికి సోషల్ వెల్ఫేర్ జేడి ఆదేశం

అనంతపురం న్యూటౌన్, జూన్ 9 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా సోషల్ వెల్ఫేర్ ఎస్.మధుసూధన్‌రావు శుక్రవారం తన కార్యాలయం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఎవరెవరు ఏ సబ్జెక్టు చూస్తున్నరని ఒక్కొక్కరిని జేడీ అడిగి తెలుసుకున్నారు. అన్ని సెక్షన్‌లోని పెండింగ్ ఫైల్స్‌ను త్వరితగతిన క్లియర్ చేయాలన్నారు. అన్ని ప్రభుత్వ పథకాలను లబ్దిదారులకు సకాలంలో అందించాలన్నారు. కార్యాలయానికి ఇచ్చే వారితో మర్యాదగా వ్యవహరించాలన్నారు. అందరం కలిసికట్టుగా బాగా పని చేసి జిల్లాకు మంచి పేరు తీసుకువద్దామని, అందుకు మీరంతా సహకరించాలని సిబ్బందిని కోరారు. అదే విధంగా ఎస్సీ హాస్టల్ వార్డెన్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 12 నుంచి హాస్టల్స్ పునఃప్రారంభమవుతున్నాయని,, అందుకు హాస్టల్స్‌ని సిద్దం చేయాలని, నూతన మెనూను కచ్చితంగా అమలు చయోలని, ప్రతి వార్డెన్ స్థానికంగా నివాసం ఉండాలని, విధుల పట్ల నిర్లక్ష్యం చేయకూడదని, అందరూ బాధ్యతగా పని చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

